(క్రిందటి సంచిక తరువాయి)

ప్రేమ, ప్రేమ అంటూ పైత్యకారులమల్లే పేలుతూ తిరిగే విద్యార్థులదే మేజర్ నంబర్ కాలేజీల్లో. అదేం విచిత్రమయిన విషయం కాదు. ఏ కొందరికో తప్ప, విద్యార్థులకు ఒకరో ఇద్దరో ప్రేయసులు ఉండేమాట సామాన్యంగా పరిపాటే. ఎవరికీ తప్పుగా

# ఖేదం



— మధులత

కనిపించేది కాదు. విచిత్రం! జనసామాన్యానికి ఇతర్ల ప్రేమకథలపైన మక్కువ ఉండడం సహజం. కానీ ఆ సహజత్వం అతి సహజత్వంగా, అసహ్యంగా తయారవుతుంది కొన్ని పరిసరాల్లో. భూమి అట్టడుగుపొరల్లో జనించి, ఏ కుతూహలంతో పిలవబడకుండానే భూగోళానికి ఉబికి ఒడికి వస్తుంది మంచినీటిజల! దానిని ఆపివేయడం మానవసాధ్యమా? అటువంటిదే ఇక్కడి చెప్పిన అసంబర కుతూహలాన్ని.

వాణిజ్య ప్రకటనలకు
లోక్‌సత్తా
ఉత్తమ సాధనం

వాయిదాలమీద ట్రాన్సిస్టర్
ప్రపంచప్రసిద్ధమైన వేవ్‌వల్ -70 3 బాండ్స్, అఖిల ప్రపంచ, పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను గ్యారంటీతో నెలసరి రు. 10/-ల వాయిదాలమీద పొందండి. ప్రతి పల్లెకు, బస్తీకి పంపవచ్చును. దిగువ అడ్రసుకు వ్రాయండి:
MUSIC & SOUND (APW-10)
P.B. 1576, Delhi-6.

ఫలానా అమ్మాయి. . . ఫలానా అబ్బాయి. . . పేర్లకి కథలు జోడించి, అందచందాలు, వన్నెచిన్నెలు చేకూర్చి చమత్కారాలొలికేలా, జుగుప్స కలిగేలా క్లాసు రూముల్లోని బోర్డులని పాడుచెయ్యడమే కాదు, ఆకాశవాణిలా దేశం నాలుగు చెరగులా వ్యాఖ్యానంతో కథలు కథలుగా ప్రచారం చెయ్యడం. . . ఇట్లా పవిత్ర విద్యాలయాలలోనా? ఈ పనులు చేసేది విద్యావంతులేనా? అతిశయోక్తి అంటున్నారుకదూ! మీకేం తెలియదు! సహవిద్య ఉన్న కళాశాలల్లో ఈ మాట నాటికి నూరు పాళ్ళ నిజం. గురువర్గం అనికాని, శిష్యవర్గం అనికాని ఈ మాట ఏ ఒక్కవర్గానికో పరిమితంచేయడం పొరపాటు. విద్యార్థులలోనే ఇటువంటి వెకిలితనం వెర్రితలలు వేస్తాయనడం తప్పు. గౌరవనీయులయిన ఉపాధ్యాయ వర్గంలోను గుసగుసలాడే సమూహం ఉంది. వాళ్ళు మాత్రం తక్కినవారిలా రక్తమాంసాలు ఉన్నవారు కారా?

ఇందువల్ల కాలేజీ వాతావరణం ఎప్పుడూ ఒక కొత్త ఉత్సాహంతో వేడెక్కి ఉంటుంది.

ఈ ఉత్సాహానికంతకూ మూలపురుషులు కొందరు విద్యార్థినాయకులు.

ఆడపిల్లలని అల్లరిపెట్టే ఉద్యమంలోకాని, గురువులని అల్లరిపెట్టే విషయంలోకాని, ఇంకా సమ్మెలు ఇత్యాదులు నిర్వహించే వ్యాపారంలోకాని తక్కిన విద్యార్థులకు, కమలాకరంవంటి కుర్రాళ్ళకు వీరు మార్గదర్శకులు.

జోరుగా ప్రేమలేఖారచన చేస్తున్న అతనికి, కొంచం ఆగి, ఊపిరి పీల్చుకొని, ఆలోచించుకొనేందుకు హఠాత్తుగా ఒక సంఘటన జరిగింది.

అల్లరితనంతో పేరు కెక్కుదామనుకొనే కుర్రవారు కంతకీ ఆదర్శమూర్తి అయినవాడు. వెంకటేశు అని ఒక సీనియర్ స్టూడెంట్, ఫైనల్ ఎగ్జామినేషన్స్ అయిదారు నెలలు ఉన్నాయనగా కాలేజీనుండి డిస్మిస్ చేయబడ్డాడు.

నిర్లక్ష్యం, పొగరు తలకెక్కి, చదువుకొంటూ కూడా ఒకింత సంస్కారం ఒంటపట్టక, కేవలం తన రాలుగాయితనంతోనే ప్రసిద్ధిచెందినవా డతను. లెక్చరర్స్ ముందు అలలు అలలుగా సిగరెట్ పొగలు వదులుతూ, ఊలుతూ, పేలుతూ తిరిగే అతన్ని చూచి, 'దుష్టుడికి దూరంగా ఉండమన్నారు!' అను కొంటుండేవారు అమ్మాయిలు. అమ్మాయిలకి పేర్లు పెట్టి గొడవ చెయ్యడమేకాక, అతను గురువులకే పంగనామాలు పెట్టే రకం.

"కాలేజీ పీడ! కాలేజీ శని!" అని అతన్ని గురించి అనుకోడం కద్దు.

భగవంతునికి కరుణ కలిగింది.

చివరి కో నాడు కాలేజీ పీడ వదిలిపోయింది.

ఒక ఆడపిల్లని అల్లరి పెట్టినందుకు, ముందు ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్న యువకుని జీవితం చీకటి చెయ్యడం న్యాయమా?

అసలు కథ ఏమంటే, నిత్యం అతను తన జూనియర్ అయిన ఒక అమ్మాయి వెంట పడుతూ వినోదిస్తున్నాడట.

పిల్లికి చెలగాటం ఎలుక్కి ప్రాణసంకటం అన్నట్టు అతనికి వినోదమయినది ఆ అమ్మాయికి ప్రాణాంతకంగా తయారయి, ఎక్కడో ఉద్యోగం చేసుకుంటున్న అన్న గారికి తనకి తటస్థమయిన పీడని గురించి తెలియ పరిచిందట.

అతను వచ్చి, ఊళ్ళో ఉన్న తన మిత్రమండలిని సమావేశపరిచి, దీర్ఘంగా ఆలోచించి అతన్ని ఎట్లా సన్మానించవలెనన్న విషయమయి ఒక తీర్మానానికి వచ్చినారయి, వెంకటేశుని ఒంటిగా ఇరికించు కొని, బాగా సన్మానించారట, "అమ్మాయిలని అల్లరి పెట్టవుగా!" అంటూ.

ఆ గుంపు ఎవరి తాలూకో ఎరగని వెంకటేశు, ఒళ్ళు బాగయాక యథాప్రకారం ఆ అమ్మాయిని వెంబడిస్తూ, ముక్కోటి దేవతలు అతనిపైన ఆగ్రహించిఉన్న దుష్టఘడియలలో, ఫలానా చోట కలుసుకోవలసిందంటూ ప్రేమసందేశం పంపించాడు.

తరవాతి కథ మీకు తెలుసు.

కాలేజీ మెయిన్ గేట్ చూపించి, కాలేజీ అధికారులు కన్నెర్రచేసి, "గెటౌట్!" అన్నారు.

అట్లా వెంకటేశు విద్యార్థి జీవితం సమాప్తి అయింది.

తన పిరికితనం. . . ఉత్తరాల చివర సంతకం చేయనీని తన కవార్డిస్ తనని కాపాడిం దనుకున్నాడు కమలాకర్.

అతని చివరి ప్రేమలేఖ అందుకున్న అమ్మాయి

మన ఆనందమునకు పరమావధి పూరారోగ్యము నిరోగమయిన శరీరము ఆనంద నిలయము వ్యాధిని ప్రేరేపించు క్రిములు అనంతము - వాటితో పోరాడి గెల్చుటకు
అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు: మారుటేరు, ప. గో. జిల్లా, (ఆం. ప్ర.)
వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.
బ్రాంచి ఆఫీసు: విజయవాడ బీసెంట్‌రోడ్. LIC ఆఫీసు ఎదురుగా.


చాంపియన్ (REGD) బనీయన్‌లు
చాంపియన్ నిటింగ్ కంపెనీ, బా.బా.నెంబర్ 256, తిరుపూర్-2
నాణ్యతకు

డి. ఎస్. పి. కూతురని తెలిసినప్పుడు, వెంకటేశుకు జరిగిన పరాభవం తనకీ జరుగుతుందని అతను భయపడ్డాడు. కాని, తన పేరు బయటపడినప్పుడుకదా! తన చివరి ఉత్తరం అందుకున్న అమ్మాయి పరిమళ.

బి. ఎ. ఫైనలియర్ ప్రిపరేషన్ హాలిడేస్‌కి ముందు అతని కో ఉత్తరం వచ్చింది. కవరుపైన ముత్యాల సరుల వంటి అక్షరాలు.

కమలాకర్‌కి ఆ ఉత్తరంలోని కొన్ని పదాలు మాత్రం చాలా రోజులవరకు జ్ఞాపకం ఉన్నాయి.

"మీ ఉత్తరం. . . మా ఇంటికి... మాట్లాడాలి... మా నాన్నగారు. . . ఎదురుచూస్తాను."

ఈ ఆహ్వాన లేఖ అతనికి వ్రాసిన వ్యక్తి పరిమళ.

తన పాడుపని ఎట్లా బయటపడిందో అతనికి తెలియలేదు.

పరిమళ ఆహ్వానాన్ని అతను మనసా వాచా తిరస్కరించా డనడం పొరపాటు.

గుండెధైర్యం లేనివాడు. నిత్యశంకితుడు.

ఏమయితేనేం, అతను పరిమళని చూడ వెళ్లలేదు.

అతని మనసు పడుతూన్న గందరగోళం తెలియనట్టే సినిమాని గురించి, నటీనటులని గురించి చిన్నపిల్లలా వ్యాఖ్యానం చేస్తూంది పరిమళ.

"సావిత్రి నటన గొప్పగా ఉంటుంది కదండీ!"

"జమున మరీ చిన్నపిల్లలా ఉంది కదండీ!"

మధ్యమధ్య తక్కిన ప్రేక్షకులతో పాటు గలగల నవ్వుతూంది.

పరిమళ నవ్వితే పసిపాప నవ్వినట్లుగా ఉండి, కమలాకర్ నవ్వుతూ, "యు ఆర్ చైల్డిష్" అన్నాడు.

పరిమళ ఆ మాట వినిపించుకోలేదు.

"ఎన్టీఆర్ అప్పట్లో మంచి నటుడే నన్నమాట. ఇప్పు డిట్లా అయినాడేం? మాట్లాడరేం?"

"ఏం గొడవండీ." విసుక్కున్నాడు కమల్.

పరిమళ మొహం ముడుచుకుంది.

"ఏం అనుకోకండి, పరిమళా! నా మనస్సు బాగా లేదు."

"మీ రింత మూడ్స్ మనిషని నా కెట్లా తెలుస్తుంది?"

"నిజమే!" వినయంగా నవ్వాడు కమల్.

"ఇప్పుడేం చేస్తున్నారు?" కొన్ని క్షణాల మౌనం తరవాత అడిగాడు.

"ఇంట్లో కూరగాయలు కాయిస్తూ, సంగీతం నేర్చుకుంటున్నాను. సంగీతం మొక్కల ఆరోగ్యాన్ని బాగు చేస్తుందంటారు కదూ!"

"బాగా పాడతారన్నమాట."

"అది వట్టిమాట. మా వీణ మాస్టారుకూడా ఆ మాటే అన్నారు."

కమల్ నవ్వాడు.

ఇంటర్వల్‌లో. . .

"గోల్డ్‌స్పాట్ కాని, కోకా-కోలా కాని తీసుకుంటారా?"

"వద్దు."

"పోనీ, పాప్‌కార్న్ తేనా?"

"నో, ప్లీజ్." చిరాకుపడింది పరిమళ.

"మీరూ భలే ధోరణి మనిషిలా ఉన్నారే."

"మనిషన్న తరవాత మూడ్స్ మారుతూ ఉంటాయి. ఇది చాలా సహజం." బడాయిగా అంది పరిమళ.

## జరిగినకథ

**కమలాకర్ భావి జీవితంలో అసంభవాలయిన దివ్యసన్నివేశాలను ఊహించుకుంటూ కలలుకనే భావుకుడు. యువకుడు. అందగాడు. విద్యావంతుడు. ఎన్నయినా తండ్రిచాటువాడు. అతడికోసం జడ్జీగారి అమ్మాయిని చూడడానికి అంగీకరించారు. ఆ స్థితిలో సినిమా చూడడానికి వెళ్లాడు. అనుకోకుండా పరిమళ కనుపించింది.**

"మరే" అని వెక్కిరింపుగా నవ్వాడు కమల్.

హాల్లో లైట్లు ఆరిపోయి, సైలెన్స్ అన్న స్లైడు వచ్చింది తెరపైకి.

"ప్రేక్షకులు మాట్లాడరాదట" అన్నాడు కమల్ కుర్చీలో వెనక్కి వాలి, కళ్లు సగం తెరిచి పరిమళని చూస్తూ.

తెర దగ్గిరనుండి వచ్చే వెలుగులో, పక్కన కూచోడం వల్ల పరిమళ పూర్ణవదన చంద్రుని దర్శనం కాలేదు. తెల్లగా మెరుస్తూన్న చెక్కిలి, చెవులనుండి వేలాడుతున్న ముత్యాల లోలకులు, అందమయిన తలకట్టు తీరు. . . ఇవి మాత్రం స్పష్టమయాయి.

తల తిప్పి, తనని తదేకంగా చూస్తూన్న అతన్ని చూసింది పరిమళ.

"అనవసరంగా మాట్లాడుతున్నాననా, అట్లా చూస్తున్నారు?" చిరునవ్వుతో అన్నాడు కమలాకర్.

మాట్లాడకుండా తల తిప్పి తెరవంక చూస్తూ కూర్చుంది పరిమళ.

"పరిమళా! నా ఉత్తరం ఏం చేశారు?" హఠాత్తుగా అడిగా డతను.

"బూడిద చేశాను."

"చాలా అన్యాయం."

"చాలా న్యాయం." కరుకుగా అంది పరిమళ.

ఒక్క క్షణం మౌనంగా గడిచింది.

"అన్యాయమేనేమో? మీరు చేసిన ఘనకార్యానికి కాలానుగుణంగా, కళాశాల మర్యాదల చొప్పున గౌరవించి ఉండవలసింది. లేఖారచనలో మీరు సాధించిన సౌలభ్యం, సౌందర్యం లోకానికి అందనీకుండా నేను కదూ అడ్డపడ్డాను?"

'ఆ లెఖ్ఖన నేను రాసిన ఉత్తరాలకి అండమాన్స్‌కి పంపాల్సి ఉంటుంది నన్ను.' స్వగతంలో అనుకున్నాడు కమలాకర్.

"మీ కంత కోపం వచ్చినప్పుడు ప్రిన్సిపాల్‌కి ఎందుకు రిపోర్టు చెయ్యలేదు?"

పరిమళ మౌనంగా ఉండిపోయింది.

ఆమె మౌనంలో అతని ప్రశ్నకు జవాబు ఉంది. అతను ఆ విషయం తెలుసుకోలేని అమాయకుడు కాడు.

బ్రహ్మరాతలన్ని వంకరయిన రాత లంటారు. నిజమేనేమో!

అయాచితంగా, అర్హత లేకుండా ఒక్కొక్కరికి గొప్ప అదృష్టం పడుతుంది. అర్హులయినవారు ఒక పక్క అదృష్టదేవత చూపు దొరకక, గుర్తింపు లేకుండా పడి ఉంటారు.

కమలాకర్‌కి పరిమళ అభిమానధనం లభించేందుకు అందమయిన మొహంతప్ప అర్హత ఏమిటి?

పరిమళవంటి తెలివితేటలుగల అమ్మాయి అతన్ని అభిమానించిందంటే, ఏమనుకోవాలి?

"మీకు ఉత్తరం రాస్తున్నప్పుడుకూడా మీ స్వభావాన్ని శంకిస్తూనే ఉన్నాను. అయినా ఎదురు చూశాను. . . చివరికి మీరు రానేలేదు." కన్నీళ్లు ఆమె కంఠంలో అడ్డపడ్డాయి.

ప్రప్రథమంగా తన సిగ్గుమాలిన ప్రేమలేఖా రచనని గురించి విచారించాడు కమలాకర్.

పిమ్మట తన పిరికితనాన్ని నిందించుకున్నాడు.

"మీ రెందుకు రాలేదు?" అంటూ ఆలోచనలో మునిగిపోయింది.

అతని విచారంలోనుండి ఆమె కంఠస్వరంలోని మార్దవం కొంచెం హాయి ఇచ్చింది. మాటలు నేర్వని మూగబాలకునివలె ఆమెని చూస్తూ, జాతీయగీతం వినిపించినప్పుడు తుళ్లిపడి లేచి నిలబడ్డాడు.

"సినిమా ఎట్లా ఉంది?" బయటికి వచ్చాక అడిగింది పరిమళ.

"బాగుంది." అబద్ధం చెప్పాడు కమలాకర్. అత నసలు సినిమా చూస్తేకద!

"నాగేశ్వరరావు సంగీతసాధన గొప్పగా ఉంది కదూ!" అంటూ కిలకిల నవ్వింది పరిమళ. అతనికీ నవ్వు వచ్చింది.

"ఇంతకీ, ఏం చేస్తున్నారో చెప్పలేదు?"

కమల్ పెదిమలు కదపకుండా, ఊరికే నవ్వుతూ నిలుచున్నాడు.

"సంభాషణ ఉత్తరాలు రాయడమంత సులభం కాదనుకుంటాను. ఉత్తరాల్లో అక్షరం అక్షరం చిందించే మధువు సొంతం కాదనుకుంటాను. ఎవరికి మక్కీకి మక్కీ తయారుచేసేవారు? ఏం భాష! ఉత్తరాల్లో వాడడంవల్ల సరిపోయింది కాని, రచనా వ్యాసంగంలోకి దిగినట్లయితే పరువు దక్కేది కాదు. ఏమంటారు?"

అంగీకారసూచకంగా, వినయంగా తల ఊపాడు.

"మీరు చాలా మారారు. కేవలం వినయావతారంలా ... ఎక్కడ దెబ్బ తిన్నారో!"

ఈ పరిహాసంతో అతని మొహం కందగడ్డ అయింది.

"కోపంలో మీ మొహం ఏమీ బాగుండదు, కమల్! నవ్వుతూ ఉండండి."

అతను అసహాయ శూరునివలె ఆమెని చూశాడు.

"మిమ్మల్నిట్లా కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. చిన్న పరిహాసానికి అట్లా చిన్నబుచ్చుకుంటారేం?"

అతను మాట్లాడే యత్నం చేయలేదు.

"మీరు మాట్లాడరా? అయితే సరే. నేను వెడతాను" అని రిక్షా కోసం అటూ ఇటూ చూచింది పరిమళ.

"ఒంటరిగా వెడతారా, ఇంత రాత్రి?"

"ఏం చెయ్యమంటారో చెప్పండి. అయినా నా కేం భయం లేదు."

"మీకు లేకపోవచ్చు. కాని, మిమ్మల్నిట్లా ఒంటరిగా పంపించానంటే నాకు మనశ్శాంతి ఉండదు" అంటూ ఆడంబరంగా మాట్లాడి, ఆ మాటల్లో ధ్వనించే



## గాలి పెట్టినప్పుడే . . .

వి. శర్మ — ముద్దా పార్వతీశం (మద్రాసు-44)

విజయంతోటి ఆతనే త్రిగ్గాడు పెంచాడు.

అప్పుడే కీలు తీసుకొని, పరిమళ ఎక్కిన రిక్షా వెంట వెళ్ళాడు.

ఆ కొత్తమం త్రం సగం ప్రయాణంలో, విజాయతో ఇంటిల్లిపాది బయటకు తీసుకుపోతూ, తన కొడుకు అత్త అప్పుడే రాసిపెట్టి ఉందని కనీసం ఊహించగలిగాడా?

లోపల్లోపల అతనికి చాలా ఉల్లాసంగా ఉంది.

గాలం వేసేసి, సాధ్యం చేద్దామని. . .

అతని వదనంలోని పరవశత్వం గమనించి పరిమళ మాట్లాడేందుకు యత్నించలేదు.

పరిమళ ఇంటిముందు రిక్షా ఆగింది.

స్వప్నంలోనుండి మేలుకున్న వాడిలా కనులు విప్పార్చి, రెప్పవాల్చక పరిమళని చూస్తూ నిలబడ్డాడు కమలాకర్.

"త్వరలో ఒకసారి మా ఇంటికి రండి. ఈ లోపల మా నాన్నగారిని తయారుచేస్తాను. సో, టు సే. . . ఎల్లో, ఎదురుచూస్తానో!" తళతళలాడే కళ్ళతో అతన్ని చూసి అడిగింది పరిమళ.

అతను వస్తానని వాగ్దానం చేశాడు.

'గుడ్‌నైట్'. చేయి ఊపి ఇంట్లోకి వెళ్ళిపోయింది పరిమళ.

ఆ రాత్రి అంధకారం ఉదయపు వెలుగులో ఐక్యమవుతుండగా కళ్ళు తెరిచిన కమలాకర్‌కి ఆ క్షణాలలో తన కోసం తానే నెయ్యి వడబోసి ఎరగని ఆనందలోకాలు తెరుచుకున్నట్టనిపించింది. ఉదయకాంతిలో కరిగిపోతూ చెప్పి పరిశోధ్య నెలపంకని చూచి లతలో తాను నవ్వుకున్నాడు.

"ఈ ఉదయం చాలా ఉత్సాహంగా కనిపిస్తున్నావు?" కాఫీ ఇస్తూ అడిగింది శాంతి.

పెదవులు కదిపితే తన హృదయాన్ని ఆవరించిన ఆనందానుభూతి దూరమౌతుందేమోనన్న భయం వల్లనేమో. . . చిరునవ్వుతో మౌనంగా ఉండిపోయాడు.

"ఈ సాయంత్రం మనం జస్టిస్ రామ్మోహన్ గారింటికి వెళుతున్నాం" అంది శాంతి.

"ఎందుకు?"

"అమ్మా, నాన్నా కోరలిని చూసుకొందుకు. చిరంజీవి శాంతి తన వదినని, చిరంజీవి కమలాకర్ తన వధువుని చూసుకొందుకు."

"డోంట్ బి సిల్లీ!" కఠినంగా అన్నాడు కమలాకర్.

"తప్పుగా ఏమ్మాట్లాడాను? అమ్మా, నాన్నా అంతా నిశ్చయమైనట్టే మాట్లాడుకుంటున్నారు. ఆ అమ్మాయికూడా చక్కగా ఉంటుంది."

"చక్కదనం ఒక్కటే చాలదు. . ." తొందరపడి ఏమంటానోనన్న ఆలోచనతో తన నిదానంగా అన్నాడు.

"ప్లీజ్, శాంతీ! ఇంకే ఈ విషయం మాట్లాడవద్దు."

"నా కంత మాట్లాడాలని సరదా ఏం లేదు." అని ఉస్సూ రుద్దుకుని పక్కకి వెళ్ళిపోయింది శాంతి.

అతని తల్లి వచ్చి పక్కన కూచుని శాంతి చెప్పిన కబురే మరింత వివరంగా, ఎంతో ఉత్సాహంగా చెప్పుకొచ్చింది.

"అన్నీ బాగున్నట్టే ఉన్నాయి కాని, మాగపిల్లని అంటున్నావుగా." నిరాశగా ప్రయోజనం లేదన్నట్టు గాలిలో చేయి ఊపాడు కమలాకర్.

"మాగపిల్లని ఎవరన్నారా?"

"సుబ్బినా? బంగారుబొమ్మని. . ." వినపలేక నవ్వుతూ అన్నాడు.

ఏదనా అతని అభ్యంతరాలన్నీ కొట్టిపేసింది తల్లి.

"నాన్నీ, ఏం తొందరమ్మా పాతికేళ్ళయినా నిండ కుండా? నా కులు ఇష్టం లేదు." మొరాయించాడు కమలాకర్.

"పాతికేళ్ళు ఎంతలో నిండుతాయిరా? పాతికేళ్ళకి కాక ముసలాడివయ్యాక పెళ్ళి చేసుకుంటావా? నీ తిక్క మాటలు మానెయ్యి. మంచి సంబంధం వచ్చినప్పుడు సందేహించకూడదు!"

"నా కా అమ్మాయి నచ్చదమ్మ. ఇప్పుడు వెళ్ళి, చూచి నాకు అమ్మాయి నచ్చలేదనడం మర్యాద కాదుకదా. వారుణిక. నేను ఒప్పను. నేను రాలేను."

"ముందే మాటలు ఆ అమ్మాయిని చూశాకకూడా అంటే, మేం ఏదో ఒకటి చెప్పుకుంటాం. నువ్వు వచ్చి చూడు. చూస్తే వచ్చే నష్టం ఏం లేదు."

"నా మాట వినమ్మా! ఆ అమ్మాయి తిలోత్తమ అయినా నాకు నచ్చదమ్మా! నీ కో మాట చెప్తామను కుంటున్నాను. ఇవాళ్టికి నన్ను వదు. తరవాత నువ్వు చెప్పినట్టు వింటాను." ప్రాధేయపడ్డాడు కమలాకర్.

పక్కగదిలో ఉండి ఈ సంభాషణ వింటూన్న అపర రుద్రుడయి రంగంలోకి దూకాడు.

జడ్జి అయినా తండ్రిని చూచి అతను భయపడతాడు.

"నీ పిచ్చివాగుడు కట్టిపెట్టు. సాయంత్రం వెడుతున్నాం. నువ్వు వచ్చి తీరాలి. పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యక. నేను కోసం వస్తూ వృథాపేసి కాదు" అంటూ అంత వేగంగానూ రంగంలోనుండి తప్పుకున్నాడు.

తండ్రి మాట్లాడుతున్న క్షణకాలమూ కన్నులు విప్పని చేసి, శోకోద్గారాన్ని ఆయన్ని చూశాడు కమలాకర్.

"నాన్నకి జడ్జీ ప్రెషర్ వచ్చాక తెలివితేటలు నశిస్తున్నా యమ్మా! పెద్దరికంతో మాట్లాడుతున్నట్టు మాట్లాడతాడేం నాతో? నా ఇష్టం లేకుండా నాతో ఆయన ఏమనుకున్నా చేయించగలననుకొంటున్నా డేమో! కల్ల!" ఆవేశంగా మాట్లాడాడు.

"వస్తున్నామని కబురు చేశాం కనక వెళ్ళి చూదాం. అందులో తప్పేం లేదు కద. తరవాతి విషయం తరవాత చూసుకోవచ్చు" అంది తల్లి.

అతనికి తప్పించుకొందుకు మార్గమే లేనట్టనిపించింది.

ఇన్నాళ్ళుగా ఒక గమ్యం కనిపించక, ఎవరూ కదిలించక అతని హృదయంలోని ప్రణయవాహిని నిశ్శబ్దంగా ఉండిపోయింది. పరిమళ దానిని స్పృశించి, చైతన్య స్రవంతినిగా మార్చివేసింది. ఇప్పుడా ప్రణయవాహిని అత్యంతోత్సాహంతో, మహావాహినిగా, ఉరవళ్ళు పరవళ్ళుగా పరిమళని లక్ష్యం చేసుకొని ప్రవహిస్తున్నది. ఇప్పుడా ప్రవాహవేగాన్ని మళ్ళించడం సాధ్యమా?

ఆ సాయంత్రం మాలతిని చూశాక అతని ఆలోచనలు కొత్త దారి తొక్కాయి.

వివాహాలు దైవ నిర్ణయాలు అంటారు.

ప్రేమకి పరిణయంతో పని. కనక ప్రణయం, పరిణయం ఒక్క చోట ఏల అందవ?

మనిషి ఎన్నో కోరుకుంటాడు. ఎన్నో కలలు కంటాడు. కానీ, భగవంతుని ఆశయం వేరుగా ఉంటుంది.

పరిమళని అతని కోరుకున్నాడు.

తల ఒగ్గక చేయగలిగిన దేముంది?

కాని, పరిమళ మాట?

తా నింత గాఢంగా ఆ అమ్మాయిని ప్రేమించాడా?

ఆ అమ్మాయి చనువు తీసుకోవడంవల్ల కాని. . .

తన కంత ధైర్యం ఎక్కడ వచ్చింది గనుక?

మాలతి తండ్రి బాగా గడించాడు. మాలతి ఒక్కతే గారాబు సంతానం. ఎంత లేదన్నా అయిదారు లక్షల ఆస్తి. మాలతి కద సౌశీలురాలు!

వధువు మహాలక్ష్మిలా నట్టింట కాలు పెట్టాలను కోడం అన్యాయమా?

శరీరం తప్పు కిక్కురిక్క ఉన్నపాటిని, అప్పుడెట్లా ఆ అమ్మాయితో వ్యవహారం ఎందుకు నడిచావు? అంటూ...

ఆ అమ్మాయి ఇష్టపడిందనో . . .

నా దేమున్నదండీ. మా నాన్న. . . మా అమ్మ ఊరుకుంటానంది. . .

అన్నీ కుత్రిమపు ఊహలు.

తన ఊహల నిశ్చలత్వం అతనికే భయం కలిగించింది.

'ఎల్లో, ఎదురుచూస్తానో!' పరిమళ మధుమయం, మృదు కంఠస్వరం అతనికి మరుపురాలేదు.

పరిమళ తలపులలో మూర్ఛలు పోతూ ఉన్న తానే ఇప్పుడిట్లా ఇంకో అమ్మాయి లావణ్యం పై ఉన్నుకుంటూ...

చిత్రమైన ఛవి నిలుపుకున్నాడు.

మాలతి తల ఎత్తి అతని వదనంలోని ఆవేశాన్ని గమనించి అర్థంచేసుకుంది.

ఎవ్వడు పిలుస్తున్నా వినిపించుకోక నడుస్తున్నాడు కమలాకర్.

పరిమళని చూడాలనిపించింది. పరిమళని చూడ్డం ఎలా అవసరం కూడా అనిపించింది.

'ఈశకోటి మా నాన్నగారిని తయారు చేస్తాను' అతని తలలో తిరుగుతున్నాయి. పరిమళని చూసేందుకు ఇంకా వ్యవధి ఉంది.

ఆ రాత్రి అతని నిద్ర కలత నిద్ర.

మరునాటి ఉదయం జస్టిస్ రామ్మోహన్‌గారు ఫోనుచేసి, వీలుంటేని కమలాకర్ నెమ్మదిగా పీటు చూసుకొని తమ ఇంటికి రావలసిందని కోరారు.

ప్రతిరం దినం తన ప్రవర్తనకి సంజాయిషీ చెప్పుకో వలసిన బాధ్యత ఒకటి ఉన్నదని, అంత పెద్దవారు పిలిచినప్పుడు పోకపోవడం మర్యాదకాదని అతను వెళ్ళేందుకే నిశ్చయించుకున్నాడు.

అందమయిన ఆనాటి సాయంత్రం ...

గేటు తీసుకుని లోపలికు అడుగు పెట్టగానే అతనికి ఎదురయిన వ్యక్తి జస్టిస్ రామ్మోహన్‌గారు.

స్పోర్ట్సుగా స్మైల్ చేస్తూ, గబగబ దగ్గిరికి వచ్చి, "హౌ డ్యు డు యంగ్మాన్" అంటూ షేక్‌హాండ్ చేశారు ప్యూర్ ఆంగ్లో శాక్సన్ ఫాషన్‌లో.

"మాలతి పైన ఉంది. నీతో మాట్లాడాలట. పైకి వెళ్ళు" అని మెట్లు చూపించారు.

మెట్లమీద ఎదురయింది మాలతి.

"నమస్కారం. రండి...రండి." ఆహ్వానించి, పైకి తీసుకువెళ్ళి, అతను సుఖాసీనుడయిన తరవాత, "నిన్న అలా వెళ్ళారు? వస్తారనుకోలేదు" అంది.

"నిన్న చాలా అమర్యాదగా ప్రవర్తించాను. అయామ్ వెరీ వెరీ సారీ." బిడియంగా చూశాడు కమలాకర్.

"కాఫీ తీసుకువస్తాను." అతన్ని క్షమించినట్లు చిరునవ్వుతో అంది.

'ఈ అమ్మాయికి నాతో పనేమిటబ్బా?' అను కున్నాడు కమలాకర్, ఆ అమ్మాయి బయటికి వెళ్ళాక.

కాఫీ తెచ్చి ఇచ్చి, రేడియో ట్యూన్ చేసింది.

'కట్ తక్ హ్యాక్ మసాహ్‌గే తుమ్?' అంద మయిన కంఠంతో పాడుతున్నాడు హేమంత్‌కుమార్.

"బయట కూచుందాం, పదండి." ఖాళీ కప్పు అందుకుని టేబిల్ మీద ఉంచి, బయటికి నడిచింది మాలతి.

ఇద్దరు కుర్చీల్లో కూర్చున్న తరవాత గొంతు సవరించుకుంది మాలతి.

'ఏదో విషయం' అనుకున్నాడు కమల్. అతని హృదయంలో సందడి ఎక్కువయింది.

"పరిమళ మీకు తెలుసుకదూ!" పరీక్షగా అతన్ని చూస్తూ, అడిగింది మాలతి.

పరిమళ పేరు వినగానే అతని వదనం వికసించింది. పెదవులమీద చిరుహాసం చిందులుతొక్కింది.

"తెలియకపోవడమేం? ఆమె నా... మీకు పరిమళ ఎట్లా తెలుసు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నా చెల్లెలు." వినయంగా అంది మాలతి.

అతనికి నోట మాట రాలేదు.

"నా మొహంలో ఏమన్నా బొమ్మలేమైనా కనిపి స్తున్నాయా? ఎందుకలా చూస్తారు?" తనలో తాను నవ్వుకుంటూ అంది మాలతి.




చిత్రం— వి వి ఎస్ బి కుటుంబరావు (విజయవాడ-1)

"కానీ ... పరిమళ ... మీరు ...?" అతను స్పష్టంగా మాట్లాడలేకపోయాడు. అయినా అతని భావం మాలతి తెలుసుకోగలిగింది.

"పరిమళని మా పెదనాన్నగారికి పెంపు ఇచ్చారు."

అతను కొన్ని క్షణాలు ఏమీ మాట్లాడలేక పోయాడు.

"మీ ఉత్తరాల ఉదంతం విన్నాను. ఏం మనుషు లండీ మీరు?"

అతను తుళ్ళిపడి అయోమయంగా మాలతిని చూశాడు.

"నా ఈ ప్రశ్నకు జవాబు చెప్పండీ. నిన్న ఎవరి బలవంతంవల్ల వచ్చారు?" పెదవులు బిగించి అలలు అలలుగా వచ్చే నవ్వుని అణచుకుంటూ అడిగింది మాలతి.

అతని వదనం వెలవెలబోయింది.

"మీ అంతట మమ్మల్ని దోషులు చెయ్యడం ఉండకూడదు పరిమళ. నేనయితే అట్లా అనలేను. పరిమళ మీ కంత డీప్ ఫీలింగ్ లేకపోవచ్చు. తమాషాకే మీ రట్లా ..."

"స్టాప్, పరిమళ ఏమయినా అనలేదు. ఆమె ఆ విధంగా ప్రొపోజ్ చెయ్యలేకంది. పరిమళ పైన ఎంతో గౌరవం ఉంది. అభిమానం ఉంది."

"అంతేనా? — ఈ మాటలతోనే మీరు మీ విజాయితీని గురించి యిప్పుడు కలిగింది అనుభవం. పరిమళకి చాలా కోపం వచ్చింది. మీ పేరు వింటేనే మండిపడుతున్నది."

అతను మౌనంగా ఆమెని చూస్తూ ఉండిపోయాడు.

"మిమ్మల్ని ప్రొపోజ్ చెయ్యమని కాదు నా ఆలోచన. విలువలు తెలుసుకోవాలని. పోస్టు చేసిన వారు కారు. అదృష్టంలేదు అనుకోకుండా, చెప్పండి."

సంధ్యాకాలం చూస్తూ, అతను మౌనం వహించాడు. తన మేధ మొత్తం ప్రశ్నపెట్టడం అతనికి చాలా కష్టమనిపించింది.

అతని పెదవులమీద నవ్వు మెల్లగా మొలకెత్తింది. ఓపిగ్గా ఆలోచించుకోవడానికి అతని జవాబుకోసం ఎదురుచూసింది.



రవీంద్రుడు

చిత్రం — ఎమ్. శ్రీనివాసరావు (గుంటూరు-2)

'జీవన్ ఆశా ఏ హై మేరీ. . .' సైగల్ పాడుతున్నాడు.

ఆకాశంలో నీలిమ అదృశ్యమయి, నల్లని నింగిలో అక్కడక్కడా నక్షత్రాలు మెరుస్తున్నాయి. పౌర్ణమికి ఇంకా తొమ్మిరోజు లుంది.

ఆకాశంనుండి చూపు కిందికి దించి మాలతిని చూచి చిరునవ్వు నవ్వాడు కమలాకర్.

"పరిమళ నన్ను వాళ్ళింటికి రమ్మంది. ఇప్పటికే ఆలస్యం చేశాను. ఇంక వెడతాను" అంటూ లేచి నిలబడ్డాడు.

ఆశ్చర్యంగా అతన్ని చూచింది మాలతి.

"పరిమళ ఇష్టపడితే మా ఇరువురి జీవితాలు ఒకటవుతాయి. నేను తీవ్రంగా ఆలోచించడం నేర్చుకున్న తరవాత, పరిమళ నన్ను కోపంతో తిరస్కరించ దలుచుకుంటే... వస్తానండి."

"ఒక్క మాట! ఒక్క క్షణం ఆగండి."

అతను ఆగాడు.

"పరిమళా! కమాన్. హియరీజ్ యువర్ బాడ్ లూన్."

విస్మయంగా చూశా డతను.

అతని కళ్ళల్లోని విచిత్రదృష్టి గమనించి నవ్వుకుంది మాలతి.

"గుడ్ లక్" అంటూ చేయి ఊపి అదృశ్యమయింది.

ఒక్క క్షణం తరవాత అతని కనులముందు పరిమళ ప్రత్యక్షమయింది.

పరిమళ కళ్ళల్లో సంశయం వ్యక్తమయింది, కమల్ కళ్ళల్లో పిరికితనం స్పష్టమయింది.

అతని ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీ రౌతాయా?

నిరాశ ఆవరిస్తున్న అతని ఎదలోని ఆశలవలె, చీకటి నిండిన ఆకాశంలో చుక్కలు మినుకుమినుకు మని మెరుస్తున్నాయి.

ఒక్కటొక్కటే అతని ఆశలన్నీ రంగులు పోగొట్టుకొని అంతరించసాగాయి.

అతన్ని చూస్తున్న ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు కదిలాయి. హృదయంలోని భావోద్వేగానికి చిహ్నంగా, ఎర్ర గులాబీరేకుల్లా విచ్చుకున్న పెదవులు అదిరాయి.

"పరిమళా!"

అతనికి చేరువగా వచ్చి నిలిచింది పరిమళ.

"నన్ను క్షమించి ప్రేమించగలవా, పరిమళా!"

ఆమె అతనిని ఒక చిరునవ్వుతో క్షమించి, స్వీకరించింది.

మెత్తని ఆమె చేతు లందుకొని, నిశ్చలంగా ఆమె కన్నుల్లోకి చూశాడు.

ఆమె సాన్నిధ్యంలో అతను ఊహించిన ఆనందం కాని, హాయికాని అనుభవంలోకి రాలేదు.

అతని హృదయంలో సందడి చేస్తున్న తీయని తలపులు చప్పగా తోచాయి.

ఆమె ప్రణయస్వీకారంలో అతనికి స్వేచ్ఛ లేదు.

ఇరువురి జీవితాలు ముడివడినప్పుడు, ఆమె జీవితంలో సంతోషానికిగాని, విషాదానికిగాని అతను బాధ్యుడు.

కాని, కమల్ పరిమళ ప్రణయనివేదనని తిరస్కరించగలడా? తన హృదయంమీద పెద్ద బరువు మోపినట్లు అనుభూతి చెందాడు కమల్.

ఇంత దూరం వచ్చి వెనుదిరగడం అసాధ్యం!

పరిమళ నామస్మరణవల్లనే మధురంగా స్పందించే అతని హృదయగతమయిన అనుభూతి ఎంతో అపురూపమయినది.

స్వేచ్ఛని వదులుకొని, పరిమళ జీవితంతో తన జీవితాన్ని ముడివేయడంలో అతను తనని తాను మధురమయిన ఆప్యాయతానురాగాల సంకెలలతో బంధించుకుంటున్నాడు.

తాను అనుభవించిన స్వేచ్ఛకన్న ఈ బంధనమే ఎంతో మనోజ్ఞమయినది.

అందాల బాలిక పరిమళ అతని కనుగ్రహించిన ప్రేమ వరం అమూల్యమయినది. దానిని పూజాపుష్పంలా శిరసున ధరించాలి.

కాని. . .

పరిమళ తనని స్వీకరిస్తుందో, లేదో నన్న సందేహంతో కొట్టుకులాడిన తాను, పరిమళ ప్రేమధనం తన సొంతం అని తెలిశాకకూడా ఇట్లా వ్యాకులుడౌతాడేం?

అతని వదనంలో స్పష్టమయిన ఆవేదన పరిమళని విచలితురాలిని చేసింది. కంఠం పోగొట్టుకొన్నదానిలా, మౌనంగా, దిగులుగా అతన్ని చూచింది.

హఠాత్తుగా ఆమె చూపు నెదుర్కొన్న అతని హృదయంలో కరుణ పొంగులువారింది.

అతని హృదయంలోని వ్యథా నందాలు అశ్రురూపంలో వెలువడేందుకు యత్నించాయి.

కన్నీళ్ల అభ్యంతరం పలికే కంఠంతో అనునయించింది పరిమళ.

"ఎందుకు కన్నీళ్ళు?"

"మాన్స్ హాపినెస్ ఈజ్ నెవర్ కంప్లీట్! సో దే సే."

మనిషి జీవితమే అనంతమయిన ఆనందాన్వేషణ. ఆనందం మనిషి జన్మహక్కు.

నిర్భరానంద్ం పరిణతిచెంది కమ్మని వ్యథగా రూపొందుతుంది.

మోదము, ఖేదము, ఈశ్వరుని మందహాసంలోనే ఉన్నాయి. ★

# ఉత్తరాలు

(2 వ పేజీ తరువాయి)

22—10—69 వ తేది సంచికలోని 'చిన్ని నా పొట్టకు శ్రీరామ రక్ష' సంపాదకీయం చాలా బాగుంది. నిత్యంగారి 'మాణిక్యవీణ' ప్రభకు మాణిక్య ప్రభ! 'కాబూలీవాలా' కథ చాలా బాగుంది. పాఠకుల అభిరుచులకు అనుగుణమైన కథలనూ, సీరియల్స్‌నూ ప్రచురిస్తున్నందుకు మీకు నా ధన్యవాదములు.

—పి. సత్యనారాయణ ( జాలాపుట్ )

• • •

ఈ వారం ( 22—10—69 ) కుమారి ఎన్. పి. రాధ గారు వ్రాసిన 'వివాహితులు—ఉద్యోగాలు' అన్న వ్యాసం చాలా బాగుంది. వారికి నా ధన్యవాదములు.

—జి. మంజులాదేవి ( హైదరాబాదు—29 )

• • •

ఈ వారం ( 22—10—69 ) 'సిప'గారి 'కాబూలీవాలా' కథ అత్యుత్తమంగా ఉంది. ఈ నాడు ఎందరో సామాన్యుల జీవితాలు కాబూలీవాలా అప్పులు —వడ్డీలతో వట్టిలు కొడుతున్నాయి. చదువూ సంధ్యలూ లేకపోయినా తోటి మనిషి పరువు, మర్యాద కోసం తన అభిమానాన్ని బలిపెట్టుకున్న దుబాష్ వ్యక్తిత్వం అపూర్వమైనది; ప్రశంసనీయమైనది.

—వంకాయల గోపాలకృష్ణమూర్తి ( భువనేశ్వర్ )

• • •

'భారతి' సీరియల్ ముగింపులో అనుకున్నంత ప్రత్యేకత ద్యోతకమవలేదు. ఏమైనా ప్రశంసనీయమైన ఇతివృత్తాన్ని ఒకప్పుడు ఎన్నో ఉన్నత విలువలతో మంచి రసానుభూతిని కలగజేస్తూ, సుకుమారంగా తెలియజెప్పే రచయితలు, ఆ విలువల్ని కొత్తపంథాలో చెప్పటంలోను, అదే స్థాయిని వైవిధ్యాన్ని అన్ని రచనల్లో రూపొందించటంలోను కృతకృత్యులు కాలేకపోతున్నారు.

'భారతి' కమ్మదనాన్ని పాఠకలోకానికి ప్రసాదించ లేకపోయింది. అయినా, ఇందులో భారతి పాత్ర ఓ కొత్త తరహాకు చెందినది. నిజానికి జీవితంలో మార్పులు జరగటం ఎదురుచూసిన దానికన్నా ఎక్కువ వ్యవధే తీసుకోవచ్చు. కాని, మార్పు జరిగాక ఆ కొత్త అధ్యాయంలో విలీనం కాగలిగితే, గతంలోని నష్టాన్ని, కష్టాన్ని కూడా సులభంగా దాటిపోగలిగేశక్తి మానవుడికి వస్తుంది. ఈ మార్పే జీవితగమనానికి నిర్దేశమైన పథకం అన్న పదంలో ఉన్న సత్యసత్యాన్ని కోటి దివ్వెల వెలుగుతో చాటుతుంది.

—హనుమంతు కజానరావు ( గుంటూరు )

• • •

'మారిన కాలం—మారని మనుషులు' సీరియల్ నేను అనుకున్నట్లే ముగిసింది. రచయిత్రి చివరలో రుక్మిణిచేత రత్నాలవంటి సత్యాలు చెప్పించారు. స్త్రీ ఎంతో మారింది. కాని, పురుషుడు మారలేదు సరికదా, కావాలని ఏరి కోరి చేసుకుని చిత్రహింసలు ( మాటలతో ) పెడుతున్నాడు. ఈ రోజు తెరవెనక ఎందరో భాస్కరరావులు ఉన్నారు. అందరూ కాకపోయినా కొందరైనా మారతారా అనేది సందేహమే. ఏమైనా ఈ సీరియల్ ఒక మంచి ముత్యం.